


EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

శుక్రవారం

19-12-2025

పేజీలు: 02




## మధ్యప్రదేశ్‌లో ఘోరం, చిన్నారులకు హెచ్ఐవీ రక్తాన్ని ఎక్కించిన వైద్యులు

మధ్యప్రదేశ్‌లో అత్యంత దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. సత్నాలోని ప్రభుత్వ వైద్యశాలలో తలసేమియాతో బాధపడుతున్న ఐదుగురు చిన్నారులకు హెచ్ఐవీ సోకిన రక్తాన్ని ఎక్కించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాణాలు నిలబెట్టుకోవడం కోసం తరచూ రక్తమార్పిడిపై ఆధారపడే ఈ చిన్నారులకు మూడు వేర్వేరు బ్లడ్ బ్యాంకుల నుంచి మొత్తం 189 యూనిట్ల రక్తాన్ని ఎక్కించారు. ఈ క్రమంలో వారు 150 మందికి పైగా దాతల నుంచి సేకరించిన రక్తాన్ని పొందాల్సి వచ్చింది. దాతల నుంచి సేకరించిన రక్తాన్ని సరిగా పరీక్షించకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని జిల్లా స్థాయి విచారణలో తేలింది. ఈ ఘటనపై స్పందించిన ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ.. బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్‌తో పాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను సస్పెండ్ చేసింది. సత్నా జిల్లా ఆసుపత్రి మాజీ సివిల్ సర్జన్ డాక్టర్ మనోజ్ శుక్లాకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ ఏడాది మార్చిలోనే ఈ చిన్నారులలో మొదటి హెచ్ఐవీ పాజిటివ్ కేసు నమోదైంది. ఏప్రిల్ నాటికి మరికొందరికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. అయినప్పటికీ దాదాపు తొమ్మిది నెలల పాటు ఆసుపత్రి యాజమాన్యం, జిల్లా అధికారులు ఈ విషయాన్ని బయటపెట్టకుండా గోప్యంగా ఉంచినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బాధితుల్లో ఒక చిన్నారి తండ్రి ఎన్డీటీవీతో మాట్లాడుతూ, "ఎవరికి ఫిర్యాదు చేయాలి? ఏం జరుగుతుంది?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు.

# హిజాబ్ వివాదం తర్వాత నితీష్ కుమార్‌కు భద్రత కట్టుదిట్టం



బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల ఓ అధికారిక కార్యక్రమంలో మహిళా ఆయుష్ డాక్టర్ హిజాబ్‌ను తొలగించిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. పట్నాలో నియామక పత్రాల ప్రదానోత్సవంలో జరిగిన ఈ సంఘటన వీడియో వైరల్ కావడంతో రాజకీయంగా, సామాజికంగా పెను దుమారం రేగింది. ప్రతిపక్ష పార్టీలు, ముస్లిం సంఘాలు, ప్రముఖులు నితీష్ చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో బెదిరింపులు రావడంతో ఆయన భద్రతను పెంచారు. నిఘా సంస్థలు అందించిన సమాచారం మేరకు బిహార్ పోలీసులు నితీష్ కుమార్ భద్రతను మరింత కఠినతరం చేశారు. స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) బాధ్యతలు పెరిగాయి. ఆయన నివాసం, కార్యాలయం చుట్టూ ఎస్ఎస్‌బీ కార్డన్‌ను బలోపేతం చేశారు. అదనపు భద్రతా సిబ్బందిని నియమించడంతో పాటు, ఆయనకు సన్నిహితంగా వచ్చే వ్యక్తులను పరిమిత సంఖ్యలో ఉన్నతాధికారులకే అనుమతిస్తున్నారు. ఈ వివాదం కారణంగా పాకిస్తాన్‌లో ఉన్న గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టీ సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేసి నితీష్‌కు బెదిరింపు విడియో పోస్టు చేశాడు. దీనిపై పట్నా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా అలర్ట్ పెంచారు. ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో నిఘా కట్టుదిట్టం చేశారు. ఘటన జరిగిన కార్యక్రమంలో నుస్రత్ పర్వీన్ అనే మహిళా డాక్టర్ హిజాబ్ ధరించి వచ్చినప్పుడు నితీష్ "ఏమిటది?" అంటూ దాన్ని తొలగించారు. ఈ చర్యపై జావేద్ అక్తర్, ఒమర్ అబ్దుల్లా వంటి ప్రముఖులు క్షమాపణ కోరుతూ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలు మహిళల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తాయి. అయితే కొందరు మంత్రులు ఇది తండ్రిలాంటి ప్రేమ అని సమర్థించారు.




## తిరుమల పరకామణి లెక్కింపుపై హైకోర్టు ఆదేశాలివే

తిరుమల పరకామణి విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కానుల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి ఈరోజు (శుక్రవారం) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.

# అవతార్ 3 రివ్యూ

వరల్డ్ సినిమాలో అవతార్ సృష్టించిన సంచలనం గురించి రాయాలి అంటే ఒక బుక్ సరిపోదు.. పెద్ద గ్రంథమే కావాలి. దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ నుండి వచ్చిన ఈ సినిమా 2009లోనే దాదాపు 12 వేల కోట్లకు పైగా వసూలు చేసింది. మూడేళ్ల కింద సీక్వెల్ చేశాడు జేమ్స్. ఇప్పుడు అవతార్: 3 వచ్చింది. మరి ఈ సినిమా ఆ అంచనాలను అందుకుందా..? ముందు నుంచి అవతార్ అంటే మనకు గుర్తొచ్చేది పండోరా గ్రహం. అక్కడే తన కథ రాసుకుంటున్నాడు జేమ్స్ కెమెరూన్. అవతార్ 2లో సముద్ర గర్భాన్ని చూపించిన ఈయన.. ఈసారి కథను నిప్ప దగ్గరికి వచ్చాడు. జేక్ సల్లీ కుటుంబం సెకండ్ పార్ట్ మొత్తం నీళ్లలో నివసించే వాళ్లతో కొట్లాడుతూ ఉంటారు.. తమ తెగ కోసం హీరో పోరాడుతూ ఉంటాడు. ఇక్కడికి వచ్చేసరికి పండోరలోని అగ్నిపర్వత ప్రాంతాల్లో నివసించే యాష్ పీపుల్ అనే కొత్త తెగను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రకృతిని ప్రేమించే నావీలకు పూర్తి భిన్నంగా.. కాస్త క్రూరంగా ఉండే ఈ కొత్త తెగతో జేక్ కుటుంబానికి వచ్చిన ముప్ప ఏంటి..? ఈ ఘర్షణలో వారు ఎలా బయటపడ్డారు..? అనేదే ఈ సినిమా కథ. జేమ్స్ కెమెరూన్ సినిమా అంటే ఎలా ఉన్నా కూడా చూడడానికి ప్రేక్షకులు రెడీగా ఉంటారు. అయితే దాని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు ఏమో అనిపించింది ఈ సినిమా చూసిన తర్వాత. నిజం చెప్పాలంటే పదహారేళ్ల కింద వచ్చిన అవతార్ సినిమా



చూసినప్పుడు ప్రపంచ సినిమా మొత్తం మైమరిచిపోయింది. అలాంటి సినిమా ఎలా తీయగలిగాడు అంటూ మొత్తం ప్రపంచమే జేమ్స్ కెమెరూన్ గురించి మాట్లాడుకుంది. ఆ సినిమా క్లైమాక్స్‌లో గానీ, ఆ ప్రపంచాన్ని పరిచయం చేసినప్పుడు గానీ కలిగిన ఆ కిక్ ఈ సీక్వెల్స్‌లో దొరకడం లేదు. ఆల్రెడీ మూడేళ్ల కింద వచ్చుగా అవతార్ 2లో కథనం నెమ్మదించిందని విమర్శలు వచ్చాయి. ఈ మూడవ భాగంలోనూ అదే సమస్య కనిపిస్తుంది. కథ, కథనం సినిమాకు ప్రధాన బలహీనతలుగా మారాయి. చూసిన సన్నివేశలు మళ్లీ మళ్లీ చూసినట్టు అనిపిస్తుంది. జేమ్స్ కామెరూన్ మార్క్ ఎమోషన్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే ఇందులో లోపించాయి. ఒక మాస్టర్ పీస్ నుండి ఆశించే ఆ అడ్రినలిన్ రష్ ఈ సినిమాలో మిస్ అయ్యిందనే చెప్పాలి. కథ పరంగా నిరాశపరిచినా, టెక్నికల్ అంశాల్లో మాత్రం ఈ సినిమా ఒక అద్భుత దృశ్యకావ్యమే. VFX క్లారిటీ చూస్తే మతిపోతుంది. ప్రతీ ఫ్రేమ్‌లోనూ దర్శకుడు తీసుకున్న జాగ్రత్త, ఆ డిటైలింగ్ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సినిమా కోసం వాడిన రంగులు, బ్రైట్‌నెస్, విజువల్ పాలిష్ అన్నీ బాగా కుదిరాయి. తెరపై ఆ విజువల్స్ చూస్తుంటే తెలియని ఒక ఆనందం కలుగుతుంది. కేవలం ఈ విజువల్ గ్రాండియర్ కోసమే సినిమాను చూడొచ్చు. ఇలాంటి సినిమాలను మంచి స్క్రీన్ మీదే చూడాలి. 3D ఎఫెక్ట్స్ చాలా ఫెంటాస్టిక్‌గా వచ్చాయి.



## షూటింగ్‌లో గాయపడ్డ హీరో ఆది

సినిమాల్లో భారీ యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను మెప్పించేందుకు దర్శకులు, నిర్మాతలు విజువల్ ఎఫెక్ట్స్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారు. అలాంటి సన్నివేశాల కోసం హీరోలు సైతం శారీరకంగా ఎంతో శ్రమిస్తున్నారు. ఎంత జాగ్రత్తలు తీసుకున్నా షూటింగ్ సమయంలో అనుకోని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా 'శంబాల' సినిమా చిత్రీకరణలో ప్రమాదం జరిగినట్లుగా చిత్రబృందం పేర్కొంది. శంబాల షూటింగ్‌లో భాగంగా నిర్వహించిన భారీ యాక్షన్ సీక్వెన్స్ సమయంలో హీరో ఆది సాయికుమార్ గాయపడినట్లుగా చిత్రయూనిట్ పేర్కొంది. రాత్రివేళ జరిగిన ఈ సన్నివేశంలో పలువురు నటీనటులు పాల్గొన్నారు. గాయాలు అయినప్పటికీ ఆది షూటింగ్‌ను నిలిపివేయకుండా అదే రాత్రి పని పూర్తి చేసినట్లు పేర్కొంది.




## బుర్జ్ ఖలీఫాపై పిడుగు పాటు

దుబాయ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత బుర్జ్ ఖలీఫాపై పిడుగు పడిన దృశ్యం ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్, షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఈ అరుదైన వీడియోను స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.భారీ వర్షం, ఉరుముల శబ్దాల మధ్య ఆకాశంలోంచి వచ్చిన ఓ పిడుగు నేరుగా బుర్జ్ ఖలీఫా పైభాగాన్ని తాకిన దృశ్యం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఫోటోగ్రఫీ, ప్రకృతి పట్ల ఆసక్తి ఉన్న షేక్ హమ్దాన్, ఈ పోస్ట్‌కు 'దుబాయ్' అని చిన్న క్యాప్షన్ మాత్రమే ఇచ్చారు. ఆయనను 'ఫజ్జా' అనే పేరుతో కూడా పిలుస్తారు.ప్రస్తుతం యూఏఈలో వాతావరణం అస్థిరంగా ఉంది. 'అల్ బషాయర్' అల్పపీడనం కారణంగా పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని జాతీయ వాతావరణ కేంద్రం (NCM) ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

## హైదరాబాద్ జంట బాంబు పేలుళ్ల కేసు.. మరణశిక్ష రద్దు పిటిషన్‌పై హైకోర్టు విచారణ



తెలంగాణ హైకోర్టు లుంబినీ పార్క్ మరియు గోకుల్ చాట్ బాంబు పేలుళ్ల దోషులకు ఇద్దరు మిటిగేటర్లను నియమించింది. ఈ కేసులో నేరస్థులు తమ మరణశిక్షను రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఈ పిటిషన్‌ను పరిశీలిస్తూ, నేరస్థుల ఆరోగ్య స్థితి, మానసిక పరిస్థితి మరియు పశ్చాత్తాప భావనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఈ విచారణలో మిటిగేటర్లు నేరస్థుల తరపున వాదనలు వినిపించి, శిక్ష తగ్గింపుకు మార్గాలు చూపాలని కోర్టు ఆదేశించింది. ఈ నిర్ణయం దోషులకు కొంత ఊరటనిచ్చేలా ఉంది, కానీ బాధితుల కుటుంబాలకు ఆందోళన కలిగిస్తోంది. నేరస్థులు తమ పిటిషన్‌లో ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి మరియు పశ్చాత్తాపాన్ని ఆధారంగా చూపి మరణశిక్ష రద్దు కోరారు. ఈ కేసు 2007లో హైదరాబాద్‌లో జరిగిన జంట పేలుళ్లకు సంబంధించినది, ఇందులో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. హైకోర్టు ఈ పిటిషన్‌ను స్వీకరించి, మిటిగేటర్లను నియమించడం ద్వారా విచారణను ముందుకు తీసుకుపోతోంది. ఈ మిటిగేటర్లు నేరస్థుల వ్యక్తిగత పరిస్థితులను విశ్లేషించి, కోర్టుకు నివేదికలు సమర్పిస్తారు,



## లక్కీ హీరోయిన్

ప్రస్తుతం ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు మీనాక్షి చౌదరి. ఈ అమ్మడు ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. వరుస సినిమాలతో యమా బిజీ అయ్యింది ఈ వయ్యారి భామ మొన్నటి వరకు మీనాక్షికి చెప్పుకోదగ్గ ఆఫర్స్ రాలేదు. కానీ ఇప్పుడు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు మీనాక్షి చౌదరి. ఈ అమ్మడు ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. వరుస సినిమాలతో యమా బిజీ అయ్యింది ఈ వయ్యారి భామ మొన్నటి వరకు మీనాక్షికి చెప్పుకోదగ్గ ఆఫర్స్ రాలేదు. కానీ ఇప్పుడు క్యూ కడుతున్నాయి. అందంతో పాటు నటనతోనూ అదరగొడుతుంది ఈ చిన్నది.ఇచట వాహనములు నిలుపరాదు అనేసినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది మీనాక్షి. సుశాంత్ హీరోగా నటించిన ఈ సినిమా అంతగా ఆడలేదు. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో తన గ్లామర్ తో కట్టిపడేసింది.

# గుడివాడ పీఎస్‌కు జగన్ బంధువు



వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు అర్జున్ రెడ్డి ఈరోజు (శుక్రవారం) గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, వారి కుటుంబ సభ్యుల చిత్రాలను అసభ్యంగా మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారంటూ గత ఏడాది అర్జున్ రెడ్డిపై గుడివాడలో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఆ కేసులో సోమవారం రాత్రి పోలీసుల నుంచి అర్జున్ రెడ్డి నోటీసులు అందుకున్నారు. విచారణ నిమిత్తం నేడు గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అర్జున్ రెడ్డి హాజరయ్యారు. అప్పట్లో అరెస్ట్ చేసేందుకు గుడివాడ పోలీసులు యత్నించగా అర్జున్ విదేశాలకు పరారైన విషయం తెలిసిందే. తరువాత పోలీసులు లుక్ అవుట్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈనెల ఎనిమిదో తేదీ రాత్రి విదేశాల నుండి తిరిగి రావడంతో అర్జున్ రెడ్డిని శంషాబాద్ ఎయిర్‌పోర్టుఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఏప పోలీసు బృందాలు.. అతడిని అదుపులోకి తీసుకుని సీఆర్పీసీ సెక్షన్ 41 ఏ కింద నోటీసులు అందజేశారు. ఉమ్మడి కడప, అనేక జిల్లాల్లో అర్జున్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. జగన్ కు బాబాయి వరస అయ్యే వైఎస్ ప్రకాష్ రెడ్డి మనవడే ఈ అర్జున్ రెడ్డి.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## కొడాలి నానికి ఊహించని షాక్

మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నానికి ఊహించని షాక్ తగిలింది. ప్రధాన అనుచరుడు, రాజకీయ సలహాదారుడు కూనసాని వినోద్‌ను గుడివాడ వన్ టౌన్ పోలీసులు ఇవాళ(శుక్రవారం) అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా వినోద్‌ను పట్టుకున్నారు. వినోద్ దగ్గరి నుంచి రూ.50వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. వైసీపీ ప్రభుత్వంలో అడ్డూ ఆదుపు లేకుండా పేకాట శిబిరాలను వినోద్ నిర్వహించారని పోలీసులు గుర్తించారు. కూటమి ప్రభుత్వంలోనూ ఆయన పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందింది. సమాచారం అందడంతో వెంటనే గుడివాడ వన్ టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో వినోద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. పోలీసుల విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

## గ్లింప్స్‌తో 'ఎల్లమ్మ' అనౌన్స్‌మెంట్ ప్లాన్ చేస్తున్న మేకర్స్..?

'బలగం'తో తొలి ప్రయత్నంలోనే ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు యెల్దండి, ఇప్పుడు తన రెండో చిత్రం 'ఎల్లమ్మ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. ఇక ఈ సినిమాలో తొలుత నాని, నితిన్‌ల పేర్లు వినిపించినా, ఇప్పుడు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ సినిమాను ఎప్పుడో ఓకే చేసినా, ఇంకా ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అనౌన్స్‌మెంట్ రాలేదు. దీంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి క్రియేట్ అయింది. కాగా, సినిమాను అధికారికంగా ప్రకటించేందుకు ప్రత్యేక గ్లింప్స్ వీడియోను రూపొందిస్తున్నట్లు సమాచారం. డీఎస్పీ హీరోగా షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభంలో మొదలయ్యే అవకాశముంది. హీరోయిన్ విషయంలోనూ ఆసక్తి నెలకొంది. తొలుత పరిశీలనలో ఉన్న సాయి పల్లవి, కీర్తి సురేష్ పేర్లు ప్రస్తుతం లేవని టాక్ వినిపిస్తోంది.

## మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ ఆపాలి: కవిత డిమాండ్

కొత్తగూడెం జిల్లా మణుగూరులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటించారు. మణుగూరు పీకే ఓసీ 2 ప్రైవేటీకరణకు కేంద్రం టెండర్లు పిలుస్తుందని, ఇది జరిగితే మణుగూరు మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మరో మూడేళ్లలో మణుగూరులో సింగరేణి ఉండదని, ప్రజలు భయాందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ, లేదంటే కార్మికుల పక్షాన హెచ్‌ఎంఎస్ తో కలిసి తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని కవిత హెచ్చరించారు.

## పాఠశాలల్లో వినూత్న బోధనపై సమీక్ష


పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద రాంపూర్ లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం జరిగింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శ్రీలత మాట్లాడుతూ, వివిధ పాఠశాలల్లో బోధిస్తున్న వినూత్న పద్ధతులు, బెస్ట్ ప్రాక్టీస్, F.L.N మిడ్ లైన్ టెస్ట్ పై సమీక్షించారు. విద్యార్థుల ప్రగతి, విద్యా కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాల విద్యాభివృద్ధికి సహకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# SRH 'స్ట్రాంగెస్ట్ ప్లేయింగ్ XI'

డిసెంబర్ 16న జరిగిన ఐపీఎల్ మెగా ఆక్షన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొన్ని తెలివైన నిర్ణయాలు తీసుకుంది. గత సీజన్‌లో కాస్త నిరాశపరిచినప్పటికీ, ఈసారి మాత్రం సరికొత్త వ్యూహాలతో, బలమైన స్క్వాడ్‌తో బరిలోకి దిగడానికి సిద్ధమైంది. వేలంలో ఇంగ్లండ్ ఆల్-రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను భారీ ధరకు కొనుగోలు చేయడం ద్వారా జట్టు బ్యాటింగ్ లైనప్‌కు మరింత బలం చేకూరింది. ఈ నేపథ్యంలో, ఐపీఎల్ 2026 సీజన్ కోసం ది జట్టు లా ఉండబోతోందో ఇప్పుడు చూద్దాం.

ఐపీఎల్ 2026 ఓపెనర్లు: ట్రావిస్ హెడ్ మరియు అభిషేక్ శర్మ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనింగ్ జోడీలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. గత సీజన్లలో తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను భయపెట్టిన ట్రావిస్ హెడ్ మరియు అభిషేక్ శర్మలే ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఈ ఇద్దరూ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉండటం జట్టుకు కలిసొచ్చే అంశం. పవర్‌ప్లేలో స్కోరు బోర్డును పరుగులు పెట్టించడంలో వీరికి సాటిలేరు.

మిడిలార్డర్: ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, క్లాసెన్ మరియు లివింగ్‌స్టోన్ మిడిలార్డర్ విషయానికి వస్తే SRH




దగ్గర అనేక ఆప్షన్స్ ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతమైన ఫామ్ కనబరిచిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ నంబర్ 3లో బ్యాటింగ్ చేసే ఛాన్స్ ఉంది. ఇక మిడిలార్డర్‌కు వెన్నముకగా నిలిచే హెన్రిచ్ క్లాసెన్ మరియు యువ సంచలనం నితీష్ కుమార్ రెడ్డి భారీ షాట్లతో విరుచుకుపడనున్నారు. దేశవాళీ క్రికెట్‌లో కర్ణాటక తరఫున నిలకడగా రాణిస్తున్న ఆర్. స్మరన్ తుది జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. ఇక చివర్లో, అంటే డెత్ ఓవర్లలో సిక్సర్ల వర్షం కురిపించడానికి స్టార్ ఆల్-రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ సిద్ధంగా ఉన్నాడు. అవసరమైతే లివింగ్‌స్టోన్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలగడం జట్టుకు అదనపు బలం.


బౌలింగ్ విభాగం: ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), హర్షల్ పటేల్, మావి ఐపీఎల్ 2026లో కూడా ప్యాట్ కమిన్స్ SRH జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపించే బాధ్యత అతనిదే. కమిన్స్‌కు తోడుగా పేస్ బౌలింగ్ విభాగంలో హర్షల్ పటేల్ మరియు శివమ్ మావి కీలకం కానున్నారు. ముఖ్యంగా హర్షల్ పటేల్ తన స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట. అయితే, వేలంలో ఇతర భారతీయ పేసర్లను పెద్దగా తీసుకోకపోవడంతో శివమ్ మావి ఫామ్ జట్టుకు చాలా కీలకం కానుంది. ఇక స్పిన్ విభాగంలో జీషన్ అన్సారీ ధాన స్పిన్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపైన హర్ష్ దూబే చి ఆప్షన్ కాగలడు. అలాగే, హోమ్ గ్రౌండ్‌లో జరిగే మ్యాచ్‌లలో అనుభవజ్ఞుడైన పేసర్ జయదేవ్ ఉనద్కత్ సేవలను కూడా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగించుకునే అవకాశం ఉంది.

మొత్తానికి, కమిన్స్ నాయకత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి కప్పు కొట్టాలనే పట్టుదలతో కనిపిస్తోంది.

## కొత్త పెన్షన్లపై కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ల మంజూరు ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఎంతోకాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఊరటనిస్తూ, ప్రతి జిల్లాలో తక్షణమే 200 కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పింఛన్ల మంజూరు విషయంలో కలెక్టర్లకు తగిన అధికారాలు లేకపోవడంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే అత్యవసర కేసుల్లో నిర్ణయం తీసుకోవడం కష్టమవుతోందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ అంశంపై తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు 200 కొత్త పింఛన్ల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ పింఛన్లను ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, క్యాన్సర్ రోగులు, దివ్యాంగులు, సర్వం కోల్పోయి ఆపదలో ఉన్నవారికి మంజూరు చేస్తారు. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి, కలెక్టర్ సమన్వయంతో ఈ పింఛన్లపై నిర్ణయం తీసుకునేలా విచక్షణాధికారం కల్పించారు. పింఛన్ల పంపిణీలో ఎక్కడా రాజకీయం లేకుండా, అర్హతే ప్రామాణికంగా ఉండాలని సూచించారు.సంక్షేమ సంకల్పంపై ప్రశంసల జల్లు

ఇక తిరుపతి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ సంకల్పం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వసతి గృహాల్లో



మౌలిక వసతుల కల్పనలో వచ్చిన విప్లవాత్మక మార్పులను చూసి మెచ్చుకున్నారు. ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని సూచించారు. కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా అభివృద్ధి దిశగా కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తిరుపతి జిల్లాకు ఏకంగా రూ. 96,000 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు సదస్సులో వెల్లడించారు. వీటి ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టులను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.



## తెలంగాణకు ఇచ్చినట్టే మాకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం: మంత్రి నిమ్మల

ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు కీలక భేటీ జరిగిందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంచి చర్చ జరిగిందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర సహకారానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారన్నారు. 2011లో జారీ చేసిన పోలవరం స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశామని. స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం 2026 నవంబర్ వరకు పొడిగించారని చెప్పారు. పోలవరం రైట్, లెఫ్ట్ మెయిన్ కెనాల్స్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంపు, అదనపు వ్యయాన్ని పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

## విదేశాల్లో ఉన్నత చదువులు.. 2025లో మారిన వీసా రూల్స్ ఇవే..

2025లో గ్లోబల్ స్టడీ వీసా రూల్స్‌లో చాలా మార్పులు వచ్చాయి. ఈ వీసా రూల్స్ మార్పుల కారణంగా యూఎస్, యూకే, కెనడా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఆర్థిక విషయాలు, చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం, ఎంపిక విధానాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఈ రూల్స్ కారణంగా అప్రూవల్ రేట్ బాగా తగ్గిపోయింది. ప్రాసెసింగ్ విధానంలో బాగా జాప్యం జరుగుతోంది.

కెనడా : 2025 నుంచి అక్కడి ప్రభుత్వం స్టడీ పర్మిట్లపై దీర్ఘకాల పరిమితిని విధిస్తోంది. ఈ నిర్ణయం కారణంగా విద్యా రంగంపై తీవ్ర ప్రభావం పడింది. మాస్టర్స్, డాక్టర్ కోర్సుల్లో సీట్లు బాగా తగ్గాయి. అడ్మిషన్ అప్రూవల్ రేట్ బాగా పడిపోయింది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వారికే కెనడా విద్యా సంస్థల్లో చదువుకోవటానికి అవకాశం లభిస్తోంది.



యూకే: ఈ దేశం 2025లో స్టూడెంట్ వీసాల రూల్స్‌లో చాలా మార్పులు చేసింది. గ్రాడ్యుయేట్ రూట్ వీసా గతంలో రెండేళ్ల పాటు చెల్లుబాటు అయ్యేది. దాన్ని 18 నెలలకు కుదించింది. ఈ నిర్ణయం కారణంగా విద్యార్థులు ఆలోచనల్లో పడిపోయారు. వీసాల రుసుము, ఫండ్ రిక్వైర్‌మెంట్ బాగా పెరిగింది.

అమెరికా: చాలా ఏళ్లుగా అమలులో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టాటస్' విధానానికి అమెరికా ముగింపు పలికింది. మార్పులు చేసిన విధానంతో.. వీసా వాలిడిటీ స్టూడెంట్ అకాడమిక్ ప్రోగ్రామ్‌తో లింక్ చేయబడింది. బ్యాక్ గ్రౌండ్ చెక్స్, రినివల్ ప్రాసెస్ కఠినతరం అయింది.

2026లో విదేశాల్లో ఉన్నత విద్యకు సంబంధించి మరిన్ని మార్పులు వచ్చే అవకాశం కనిపిస్తోంది. కెనడా 2026లో కూడా స్టడీ పర్మిట్ కోటాను కొనసాగించే అవకాశం ఉంది. లేబర్ మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా వర్క్ పర్మిషన్స్ ఇచ్చే అవకాశం ఉంది. యూకే ఫైనాన్సియల్ చెక్స్‌ను మరింత కఠినతరం చేసే అవకాశం ఉంది. డిపెండెంట్స్, పోస్ట్ స్టడీ వర్క్ రూట్స్‌పై మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉంది. ఇక, అమెరికా ఫిక్స్‌డ్ టర్మ్ వీసాలను ప్రమాణీకరించే అవకాశం ఉంది. సెక్యూరిటీ స్క్రీనింగ్ సమయాన్ని పెంచే అవకాశం ఉంది.

## తారా సుతారియా హాట్ లుక్స్

బాలీవుడ్‌లో స్టార్‌డమ్ రావాలన్నా, లగ్జరీ లైఫ్ గడపాలన్నా భారీ హిట్లు ఉండాలన్నది ఒకప్పటి లెక్క. కానీ, ఇండస్ట్రీలోకి వచ్చి ఆరేళ్లయినా ఒక్కటంటే ఒక్క బ్లాక్‌బస్టర్ హిట్ కూడా లేకుండానే ఓ బ్యూటీ కోట్లకు పడగలెత్తింది. బాలీవుడ్‌లో స్టార్‌డమ్ రావాలన్నా, లగ్జరీ లైఫ్ గడపాలన్నా భారీ హిట్లు ఉండాలన్నది ఒకప్పటి లెక్క. కానీ, ఇండస్ట్రీలోకి వచ్చి ఆరేళ్లయినా ఒక్కటంటే ఒక్క బ్లాక్‌బస్టర్ హిట్ కూడా లేకుండానే ఓ బ్యూటీ కోట్లకు పడగలెత్తింది. ఆమె లైఫ్‌స్టైల్ చూస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఆ అమేజింగ్ బ్యూటీనే తారా సుతారియా . ఇంతకీ ఆమె కథేంటి? ఇంత సంపాదన వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి? సినిమాల్లోకి రాకముందే స్టార్: 1995, నవంబర్ 19న ముంబైలో పుట్టిన తారాకు గుజరాతీ, పార్శీ మూలాలు ఉన్నాయి. ఆమెలోని టాలెంట్ చాలా చిన్న వయసులోనే బయటపడింది. ఏడేళ్లకే ప్రొఫెషనల్ సింగర్‌గా మారింది. అంతేకాదు, క్లాసికల్, బ్యాలే డ్యాన్సుల్లో కూడా ట్రైనింగ్ తీసుకుంది.